విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ప్రతిపేదవాని ఇంటి నిర్మాణ కలను నిజంచేస్తాం: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి పేదవాని ఇంటినిర్మాణ కలను నిజం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం మనుబోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 423 మంది పేద ఎస్టి కుటుంబాల ఇంటి నిర్మాణానికి 15 వేలు ఆర్థిక సహాయం చేసే కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ పేదవాని సొంతింటి కల కలగానే మిగిలి పోకూడదనే ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలో గృహ నిర్మాణాలు మహాయజ్ఞంలా కొనసాగుతున్నాయన్నారు. తినడానికి తిండి, కట్టుకోటానికి బట్ట, ఉండటానికి ఇల్లు అనేవి శతాబ్దాలుగా కేవలం నినాదాలుగా మాత్రమే ఉన్నాయని, వాటిని ఓ విధానంగా మార్చుకున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇళ్ళు నిర్మించుకు నేందుకు ఇబ్బందులు పడుతున్న 776 పేద ఎస్టీ కుటుంబాలకు మొదటివిడత లో 15 వేల చెక్కులు అందజేశామన్నారు. ప్రస్తుతం ఇస్తున్న 423 కుటుంబాలతో కలిపి మొత్తం 1199 కుటుంబాలకు 15 వేల ఆర్థిక సహాయం అందజేశామన్నారు. నియోజకవర్గం లోనిపేద ఎస్టీ కుటుంబాల ఇంటి నిర్మాణాలకై తన భాధ్యత గా అందచేస్తున్నామన్నారు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలని భావించే ప్రతిపక్షాలు కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చి పేదవారిని గూడు కు దూరం చేస్తున్నాయన్నారు. ఇటీవల ప్రశాంత వాతావరణంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి అభినందనలు అందజేస్తు, ఇందుకు సహకరించిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం లోని ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించుటకు అన్నివేళలా కృషి చేస్తూనే ఉంటామన్నారు. త్వరలోనే రెవెన్యూ సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహశీల్దారు శివకృష్ణయ్య, వైసీపీ నాయకులు హరగోపాల్ రెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుమారుని ఆశీర్వదించిన మేకపాటి రాజగోపాలరెడ్డి

విశాలాంధ్ర -జలదంకి: వైసిపి నాయకులు చామదుల ఎంపీటీసీ దంపతులైన పసుపులేటి ప్రసాద్, అమరావతి దంపతుల కుమారుడు తిరుమలను ఆశీర్వదించారు. ఆదివారం చామదల గ్రామానికి మండల పార్టీ కన్వీనర్ చేవూరి జనార్దన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు తదితరులతో కలసి పసుపులేటి ఇంట మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆతిథ్యం స్వీకరించారు.

గౌతు శివాజీని కలిసిన ద్రోణాదుల

విశాలాంధ్ర - కావలి: పట్టణంలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్ర మానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర్ శివాజీని కావలి బీసీ భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు ద్రోణాదుల వెంకట్రావు, బిసి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికై , బీసీల హక్కుల కోసం చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి నెల్లూరు జిల్లాలో ఒక బీసీ స్థానం కేటాయించే విధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర బీసీ ప్రతినిధిగా మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంది పెనుగొండయ్య గౌడ్, ఉప్పాల శ్రీను గౌడ్, బీసీ నాయకులు జంపాని వంశీ గౌడ్, మోర్ల సురేష్ గౌడ్, తిరగాబత్తిన సురేష్, శీనయ్య, హరి బాబు పాల్గొన్నారు.

గిరిజనులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణ శివారు ప్రాంతమైన కావేరి గుంట గిరిజన కాలనీలో ఆపద్బాం దవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో ఆదివా రం భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రతిరోజు ఒక్కరికి అయినా ఆహారం అందించాలి అనే ఉద్దేశంతో మొదలుపెట్టిన అన్నం పరబ్రహ్మ స్వరూపం కార్యక్రమంలో భాగంగా కేతు మోహన్ రెడ్డి తల్లి కేతు నాగరత్నమ్మ 5వ వర్ధంతి సందర్భంగా ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న ఆన్నార్తులకు అన్నదానం చేశారు. అన్నదాత తూము లక్ష్మీప్రసన్న, అల్లుడు రాజగోపాల్ రెడ్డి, మనవడు త్రిశాంత్, మనవరాలు సాత్విక కి ట్రస్ట్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కపల్లి పి.ఎం.పి.వైద్యులు ఓ.మస్తానయ్య, ప్రియదర్శిని మహిళమండలి అధ్యక్షురాలు ఖాదర్బీ, అపర ఘంటసాల రామచంద్ర, ఆర్.ఎం.పి. వైద్యులు శ్రీనివాసులు, నూరుద్దీన్, పాల్గొన్నారు.

నేడు స్పందన: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాల యంలో సోమవా రం స్పందన, డయల్ యువర్ కమిషనర్ నిర్వహి స్తు న్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్ ఒక ప్రకటనలో తెలిపారు. 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో ఉదయం 9:30 నుంచి 10:30 వరకు 0861-2355678 నెం బరు కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కమిషనర్‌ను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని ఆయన వివరిం చారు.

వృద్ధులను గౌరవంగా, ప్రేమగా చూడాలి

- డి.ఆర్ విశ్వోదయ సేవాసమితి డైరెక్టర్ తాతిరెడ్డి

విశాలాంధ్ర - కావలి: వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవంగా, ప్రేమగా చూడాలని డి.ఆర్ విశ్వోదయ సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పేర్కొన్నారు. డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం పట్టణంలోని వెంగళరావు నగర్ లోని సంస్థ కార్యాలయంలో రు.50 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, నగదు 60 మంది నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్ విద్యాదాత, దార్శనికుడు అని, వేలాదిమంది విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి అని, డిఆర్ పేరు మీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు జనసేన సిద్ధాంతాలు

- నియోజక వర్గ అభివృద్ధి పై మండిపడ్డ సిద్దు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలో ప్రతి గడపకు జనసేన సిద్ధాంతాలు కార్యక్రమాన్ని రూరల్ మండలం వివిఎస్ పురంలో జనసేన నాయకుడు సిద్దు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిస్వార్ధంగా సేవ చేస్తాడని, వచ్చే ఎన్నికల్లో జనసేనకి ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గడపకు జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను తీసుకెళ్లాలనే ఆలోచనతో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించి 144రోజుల నుండి కావలి నియోజకవర్గంలో ప్రతి పల్లెకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేదని, అంధకారంలో ఉందని అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, యువతకు ఉపాధి లేదని తెలిపారు. కావలి నియోజకవర్గంలో ఒక్క పంచాయతీలో నిధులు లేవని, కేంద్రం ద్వారా వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి లాగేసుకుంటున్నారని, ఏ పంచాయతీలో అభివృద్ధి లేదని, సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు చేవూరు నాయబ్, సాయి, మల్లి, రావినూతల చిన్నా, చంటి, వాహిద్, విజయ్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వీఁయ్ - 20 సెమినార్ ను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం

- సిపిఎం నాయకుల నిరసన

విశాలాంధ్ర - కావలి: డిల్లిలో హరికిషన్ సూర్జిత్ సింగ్ భవనంలో వీఁయ్ ఆధ్వర్యంలో 70 కి పైగా వివిధ ప్రజా, కార్మిక, పౌర సంఘాలు, మేధావులు పాల్గొని నిర్వహిస్తున్నసెమినార్ ను ఢిల్లీ పోలీసులు అడ్డుకొని, భవనం గేట్లకు తాళాలు వేయడాన్ని నిరసిస్తూ ఆదివారం కావలి పట్టణంలోని ఉదయగిరి సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని జరుగుతున్న సెమినార్ ను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని, కేంద్ర ప్రభుత్వ విధానాలలో ఇది భాగమేనని, ఇలాంటి చర్యలను తీవ్రంగా సిపిఎం పార్టీ ఖండిస్తుందని, ఇలాంటి దుర్మార్గమైన విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను, మేధావులను, ప్రశ్నించే వారిని అణిచివేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ విధానాలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ముక్త కంఠంతో ఖండించాలని, ప్రజాస్వామ్య విలువలను, హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి చర్యలను మానుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను, హక్కులను కాపాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రకరకాల ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రజా పోరాటాలను, కార్మిక పోరాటాలను, ప్రశ్నించే వారిని అణచివేయాలని చూస్తోందని, ఇలాంటి విధానాలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలని, రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, ఎస్కె అమీర్ భాష, కే చెన్నయ్య, తలపల రత్నం, మేడ వెంకటేశ్వర్లు, ఎస్కే మస్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో కావలి మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 9వ మైలు లోఇటీవల జరిగిన గొడవల్లో గాయపడ్డ వైసీపీ నాయకులు గంగపట్నం మాలకొండయ్య ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చామదల గ్రామంలో ఎంపీటీసీ పసుపులేటి ప్రసాద్ - అమరావతి దంపతుల కుమారుని వివాహ కార్యక్రమం కు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. చా మదల గ్రామానికి విచ్చేసిన ఆయన ను వైసీపీ నాయకులు శాలువాలతో సత్కరించారు. అనం తరం వింజమూరు లో జరుగుతున్న సొసైటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఎల్ఆర్ అగ్రహారం సర్పంచ్‌కు కాకర్ల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండలంలోని ఎల్ ఆర్ అగ్రహారం నూతన సర్పంచిగా ఎన్నికైన మంగళ తిరుమలను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఓట్లు వేసి గెలిపించి, టీడీపీకి అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి విడత మేనిఫెస్టో, నారా లోకేష్ ఉదయగిరి నియోజకవర్గం పాదయాత్ర, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగరాజు అగ్రహారం పంచాయతీలో చేసిన సేవలు టిడిపి అభ్యర్థి విజయానికి కలిసి వచ్చాయన్నారు. పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఎల్ ఆర్ అగ్రహారం గ్రామానికి వెళ్లే రోడ్డు సరిగా లేదని తన దృష్టికి తీసుకురావడంతోనే రెండు లక్షలు తన వంతుగా గ్రామ ప్రజల కోసం అందజేశామని కాకర్ల తెలిపారు. పంచాయతీ పరిధిలోని తాగేటివారిపాలెం లో అగ్ని ప్రమాదం గురై సర్వం కోల్పోయిన ఏరాసు కిషోర్, అరుణమ్మ లకు 25000 తమ వంతు సహాయం చేసామన్నారు. కిడ్నీ సమస్యతో మరణించిన మాలకొండయ్య కుటుంబానికి పదివేల రూపాయలు గ్రామస్తుల ద్వారా అందజేశామన్నారు. నియోజక వర్గ టీడీసీ నాయకులు కార్యకర్తల తో పాటు, కాకర్ల ట్రస్టు చేసిన సేవలు కూడా తిరుమల విజయానికి దోహదం చేశాయని కాకర్ల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంకు లక్ష రూపాయల విరాళాన్ని దేవస్థానం కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గం టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎలక్షన్ లో టీడీపీ ప్రభుత్వం రాబోతుందని జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కు ప్రజలు అంతమందిస్తారని ఆయన అన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన కాలజ్ఞానం పలు సందర్భాల్లో నిజమవుతుందని దానిని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి స్వామి దేవ స్థానానికి విరాళం ఇవ్వటం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

పలు వివాహ కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: శ్రీకాకుళం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గొట్టిపాటి కొండపనాయుడు ద్వితీయ కుమార్తె వివాహం కావలి పట్టణ ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నెల్లూరు జిల్లా టీడీపీ రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు అన్న మనవరాలి వివాహం కావలి పట్టణ ముసునూరులోని శ్రీదేవి కన్వెన్షన్ సెంటర్ లో జరిగింది. సుబ్బానాయుడు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందుపూరు భాస్కర్ రెడ్డి కుమార్తె అఖిల రెడ్డి - సుదీప్ రెడ్డిల వివాహ కార్యక్రమంలో సుబ్బానాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దగదర్తి మండలం కాట్రాయపాడు గ్రామానికి చెందిన తాళ్లూరి ప్రసాద్ - సునీత కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో సుబ్బానాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్లూరు సుధాకర్, వెంకటే శ్వర్లు, శేఖర్, మల్లికార్జున, ప్రకాష్, కొండప నాయుడు, మౌర్య, నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పా ల్గొన్నారు.

ప్రకాశంలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో 'నామట్టి - నాదేశం'

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: మన దేశ అమర సైనికులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను సన్మానించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు లో 'మేర మట్టీ.. మేరా దేష్ 'అనే ప్రత్యేక కార్య క్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 34 (ఎ) బెటాలియన్ అండర్‌లో ఉన్న ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ లోని ఎన్‌సిసి యూనిట్ తరపున మేరి మట్టి.. మేరా దేశ్ (నామట్టి.... నాదేశం) కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య కళాశాలలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అమర సైనికుల త్యాగాలు మరువలేనివని వారికి గుర్తుగా మొక్కలు నాటడం గొప్ప విషయం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని దీని వలన పర్యా వరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. అనంతరం ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్.సీ.సీ నిర్వాహ కులు షేక్ మీరావలి, ఎన్‌సిసి ఆఫీసర్ ఎస్‌కె హింసా మాట్లాడుతూ తమ కాలేజీ విద్యర్థులు విద్యతో పాటు ఇలాంటి సామాజిక కార్యకలాపాలలో పాల్గొంటున్నారని దిని ద్వారా సమాజానికి మంచి జరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వల్ల భవిష్యత్తు తరాలకు మంచి పర్యవరణాన్ని అందించ గలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులను అభినందించారు. సమాజానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు చేయ డం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని చూపవచ్చని తెలిపారు. ఇటువంటి సామా జిక కార్యక్రమాలకు సహకరిస్తున్న కళాశాల యాజమాన్యానికి ఎన్‌సిసి ఆఫీసర్, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర - కావలి: భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ నేత, దివంగత రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడు కలు కావలి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చింతాల వెంకట్రావు ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ట్రంక్ రోడ్డులోని ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతాల వెంకట్రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవి చేపట్టిన రాజీవ్ గాంధీ భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించేందుకు 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించిన మహనీయులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ప్రపంచ శాంతిలో భాగంగా శ్రీలంక లో చేపట్టిన శాంతి ప్రక్రియ లో భాగంగా తమిళ ముష్కరులు మానవ బాంబుతో ఆయనను బలి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మానస, కరుణాకర్, అంకయ్య, మధు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు జనసేన నాయకుల స్వాగతం

విశాలాంధ్ర - కావలి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ నుంచి తిరుపతి కి సైకిల్ యాత్ర ప్రారం భించిన యనమల మధు కు కావలి జనసేన నేతలు స్వాగతం పలికారు. ఈ నెల 13వ తేదీన సూర్యపేట జిల్లా నోటంకి మండలం పెద్దనిమల్లి గ్రామం నుంచి ప్రారంభించిన సైకిల్ యాత్ర ఆదివారం కావలి పట్టణానికి చేరుకోవడంతో మధును స్థానిక జనసేన నేతలు శాలువా తో సత్కరించారు. మధు 12 సంవత్సరాల నుంచి తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో డాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా పని చేస్తున్నారని, ఈ రోజు మార్గ మధ్యలో కావలి నియోజకవర్గం లో ఆగడం జరిగిందని, అతనికి కావలి లో ఆతిథ్యం ఇవ్వడం జరిగిందని జనసేన నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, పవన్ కళ్యాణ్ ఫ్యాన్సియోజకవర్గ ప్రెసిడెంట్ ఆలా శ్రీనాథ్, నాగార్జున, షేక్ అబ్దుల్ నయీమ్, తోట శరన్, ఎం.శ్రీను, ఆర్.రాజా, షేక్ సుల్తాన్ బాబా, శివ, పాల్గొన్నారు.

విశేష జనాదరణ మధ్య ప్రారంభమైన పల్లె పల్లెకు పసుపులేటి

విశాలాంధ్ర - కావలి: పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ అధ్వర్యంలో విశేష జనాదరణ మధ్య పల్లె పల్లెకు పసుపులేటి కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ముందు స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలను పసుపులేటి దంపతులు నిర్వహించారు. కార్యక్రమం దిగ్విజయం కావాలని నందీశ్వరుని కి పసుపులేటి దంపతులు పూజలు నిర్వహించారు. కావలి రూరల్ మండలం నందిమ్మ పురం గ్రామం నుండి పల్లె పల్లెకు పసుపులేటి కార్యక్రమం మొదలైంది. ప్రతి పల్లెలో పసుపులేటి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, రాబోయే రోజుల్లో ప్రజలు ఏం మార్పు కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, సహకారం అందిస్తే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన ప్రజలకు తెలిపారు. పల్లె పల్లెకు పసుపులేటి కార్యక్రమానికి ఆయన అభిమా నులు, సహచరులు, శ్రేయోభిలాషులు భారీగా తరలిరావడంతో నందిమ్మపురం నందు ప్రజలనోట పల్లె పల్లెకు పసుపులేటి, ఎన్నటికీ మేటి అనుకోవడం విశేషంగా మారింది. ఎమ్మెల్యే లాంటి వాళ్ళు పర్యటించినప్పుడు రెండు మూడు సచివాలయాల సిబ్బంది, పొదుపు మహిళలు, వాలంటీర్లు, గృహ సారధులు, వార్డు ఇంచార్జిలతో నింపితే గానీ కనబడని జనం పసుపులేటి కార్యక్రమంలో అంతకంటే ఎక్కువ కనబడటం విశేషం. ప్రస్తుతం ఆయన ఏ పార్టీలో లేకపోయినా ఆయన అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆయన సాధించిన తొలి విజయం.

40వ వార్డులో మహాశక్తి మహిళల ప్రచారం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 40వ వార్డులో కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం ఆదివారం మహాశక్తి మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ.. వాకిళ్ళకు మహాశక్తి స్టిక్కర్లు అతికిస్తూ టీడీపీ ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. చంద్రబాబు ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమ య్యేలా వివరించారు. చంద్రబాబుని గెలిపించుకోవడమే మహాశక్తి ధ్యేయమని అభివర్ణించారు. మహిళల ప్రోత్సాహంతో టీడీపీని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి మహిళా నేతలు కొల్లూరు అశ్విని, గోళ్ళ అమర జ్యోతి, రాపూరి రాధమ్మ, జహీరా బేగం ,టీడీపీ ముఖ్య నాయకులు షేక్ రఫీ, ఫారూఖ్, జమ్మా శ్రీనివాసులు, పసుపులేటి ఆనందమ్మ, బి పద్మ, అధిక సంఖ్యలో యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను సంరక్షిస్తున్న సంయుక్త సేవలు అభినందనీయం

- డాక్టర్ బెజవాడ వినీల్ దంపతులు

విశాలాంధ్ర - కావలి: పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, చిన్నారులను సంరక్షిస్తున్న సంయుక్త సేవా సంస్థ సేవలు అభినందనీయమని డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ సాలా సదాఫ్స్ దంపతులు కొనియాడారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవి కుమార్- డాక్టర్ బెజవాడ విజయ దంపతుల కుమారుడు - కోడలు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ సాలా సదాఫ్స్ ఆదివారం పట్టణంలోని సంస్థ కార్యాలయాన్ని వారు సందర్శించారు. సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలను పలకరించి వారితో ఎంతో ఆప్యాయంగా గడిపారు. పిల్లల్ని దగ్గరకు తీసుకొని వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న పేద పిల్లల సంరక్షణ విభాగం చాలా మంది పిల్లలకు ఆసరాగా ఉందని తెలిపారు. తాము కూడా ఈ సంస్థ ద్వారా ముగ్గురు ఆడపిల్లలను సంరక్షిస్తున్నామని తెలిపారు. ఈ రోజు సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలను కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఇంకా మరికొందరు దాతలు ముందుకు వచ్చి ఇటువంటి పిల్లలను అక్కున చేర్చుకుని వారిని సంరక్షించాలని తెలిపారు. తాము కూడా తమ స్నేహితుల ద్వారా మరికొందరి పిల్లల సంరక్షణకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలకు అండగా నిలిచిన దాతలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

రూరల్‌లో టీడీపీకి భారీ షాక్

- వైసీలో చేరిన నగర టీడీపీ ఉపాధ్యక్షురాలు అరవ కామాక్షి
- కండువకప్పి ఆహ్వానించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆర్‌డీటీ ఎస్‌సీ కాలనీకి చెందిన 1000 మంది టిడిపి మద్దతుదారులు నెల్లూరు నగర టిడిపి ఉపాధ్యక్షురాలు అరవ కామాక్షి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో వైసీపీలో చేరారు. ఆదివారం సాయంత్రం 24 డివిజన్లోని కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్ డీ టీ ఎస్సీకాలనీ ముత్యాలమ్మ గుడి దగ్గర ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన మద్దతుదారులు భారీ సంఖ్యలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. నెల్లూరు రూరల్ లో తిరుగులేని శక్తిగా వైఎస్ఆర్సిపి ముందుకు దూసుకుపోతోంది. ఓవైపు ఎంపీ ఆదాల నాయకత్వంలో రూరల్ లో అభివృద్ధి పరుగులు తీస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎంపీ ఆదాల నాయకత్వాన్ని బలపరిచేందుకు, వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన టీడీపీ మద్దతుదారులు ఎంపీ ఆదాల నాయకత్వానికి జై కొడుతు వైసీపీలో పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. 24వ డివిజన్ కు చెందిన టీడీపీ మద్దతుదారులైన అరవ కామాక్షి, కాపుల నాగలక్ష్మి, సాతులూరి మురగవల్లి, అరవ సుమతి, ఆపుల ఆది, గువ్వల అనూష, పలయకావేరి గాయత్రి, తైదుల పార్వతమ్మ, ఆరవ చందు, అరవ ఉష, అరవ కార్తీక్, అరవ వడివేలు, ఈ.ఏసుదాసు, ఎట్టి యాకోబు, ముప్పవరపు పెంచలయ్య, సిరివేటి వేణు, అరవ అక్బర్, అరవ విశాల్, ఆరవ మోహన్, అరవ సూరి తదితరుల తోపాటు వందలాది మంది టీడీపీ మద్దతు దారులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షం లో వైసీపీ కండువా ను కప్పుకున్నారు. ఎంపీ ఆదాల నాయకత్వంలో వైసీపీలో చేరిన తరుణంలో ఆ ప్రాంత మంతా జనసంద్రంగా మారింది. పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి వైసీపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. వైసీపీలో చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి 24వ డివిజన్ వైసీపీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,24 వ డివిజన్ వైసీపీ నాయకులు ఇసనాక సురేంద్రరెడ్డి, నీళ్ల సునీల్ యాదవ్, రాఘవేంద్ర, రామ్మోహన్ రెడ్డి, ఉడతా మురళి యాదవ్, చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, భారతమ్మ జిల్లా వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, కార్పొరేటర్స్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మొయిల్లా గౌరీ, తాళ్లూరి అవినాష్, వైసీపీ సీనియర్ స్వర్ణ వెంకయ్య, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు అపోలో హాస్పిటల్లో 100 రోబోటిక్ మోకాలిశస్త్ర చికిత్సలు పూర్తి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైద్య సేవల రంగంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపును పొందిన నెల్లూరు అపోలో స్పెషాలిటి హాస్పిటల్ మరో కీర్తిని సొంతం చేసుకుంది. అతి తక్కువ కాలంలో 100 రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి అరుదైన గుర్తింపును పొందింది. ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ నీ సర్జరీస్ స్పెషలిస్ట్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ పమ్మి కార్తీక్ రెడ్డి బృందం ఈ ఘనతను సొంతం చేసుకుంది. సాధారణంగా అయితే మోకాలి శస్త్ర చికిత్సల్లో వైద్యులు సంప్రదాయ సాధనాలపై ఆధారపడతారు. ఇందుకోసం ప్రత్యేక శస్త్ర చికిత్స పరికరాలను ఉపయోగించి, మోకాలి మార్పిడి అమరికను అంచనా వేసి శస్త్ర చికిత్స చేస్తుంటారు. ఇది పూర్తిగా వైద్యుని నైపుణ్యంపై ఆధారపడి ఉంటుంది. అయితే నెల్లూరు అపోలో హాస్పిటల్ ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన రోబోటిక్స్ సర్జరీ ద్వారా త్రీడి సీటీ ఆధారిత వర్చువల్ ప్లాన్ సహాయంతో వైద్యుడు ఓ ప్రణాళికా బద్దంగా శస్త్ర చికిత్స చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఎముకల్లో ఉన్నలోపాలుకూడా తెలుస్తాయి. ప్రధానంగా ఖచ్చితత్వంగా శస్త్రచికిత్స చేయవచ్చు. అంతే కాకుండా శస్త్ర చికిత్స సమయం లో రోగి ఇతర కణజాలాలు దెబ్బతినవు. గాయం శాతం కూడా తగ్గి, త్వరగా కోలుకునేందుకు సహాయపడుతుంది. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే ఈ రోబోటిక్స్ శస్త్ర చికిత్సఎంతో సురక్షితం. నెల్లూరు ప్రజలకు ఇదో వరం. అతి తక్కువ కాలంలో 100 రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సలు పూర్తి చేసిన సందర్భంగా నెల్లూరులోని అపోలో హాస్పిటల్ లో ఆదివారం రోబోటిక్ నీ సర్జరీస్ స్పెషలిస్ట్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఆయన వైద్య బృందం, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాంసతీష్, హాస్పిటల్ సిఈఓ నవీన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు మారుతున్న వైద్య ప్రమాణాలకు అను గుణంగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లో కూడా అత్యాధునిక వైద్య పరికరాను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అంతే కా కుండా తాము కూడా వైద్య వృత్తిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా శిక్షణ తీసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిసున్నామని చెప్పారు. అలాంటి ప్రామాణికాలతో ముందుకు సాగుతున్నందునే అతి తక్కువ కాలంలో 100 రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. రోబోటిక్ నీ సర్జరీస్ స్పెషలిస్ట్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ సర్జరీ ప్రపంచ వ్యాప్తంగా వైద్య రంగంలో ఓ విప్లవాత్మం అన్నారు. రోబోటిక్ విధానం ద్వారా మోకాలు, తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలను అధిక ఖచ్చి తత్వంతో చేయవచ్చునని చెప్పారు. అన్నీ రకాల రోబోటిక్ టెక్నాలజీలు ఒకేలా ఉండవని చెబుతూ మార్కెట్ లో వివిధ రోబోటిక్ టెక్నాలజీలు అందుబాటులో ఉన్నాయని, ఒకదానికి ఒకటి భిన్నంగా ఉంటాయని వెల్లడించారు. రోబోటిక్ విధానంలో శస్త్ర చికిత్స చేయించుకో వాలనుకునే వారు ముందుగా ఆయా హాస్పిటల్ చరిత్రతో పాటూ ఎఫ్.డి.ఐ ఆమోదం, క్లినికల్ లెగసీ, గతంలో ఆయా హాస్పిటల్ లో జరిగినరోబోటిక్స్ సర్జరీల వివరాలు తెలుసుకోవడం మంచిదని డాక్టర్ మదన్మోహన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ ఖచ్చితత్వంతో కూడిన రోబోటిక్స్ విధానం ద్వారా శస్త్ర చికిత్సలను నిర్వహిస్తుందని, అతితక్కువ కాలంలోనే 100 రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడిస్తూ తన వైద్య బృందానికి అభినందనలు తెలిపారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 'రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి..' అనే నినాదంతో సీపీఐ చేపట్టిన ప్రచార జాతా బస్సు యాత్రను ఈనెల17న విశాఖ పట్నం లో ప్రారంభించి సెప్టెంబర్ 8న తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగియనుంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసగిస్తోంది? జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఏ విధంగా దోపిడీకి గురి చేస్తున్నారు? ఈ నియంత పాలనను ప్రజలను చైతన్యపరిచి రానున్న ఎన్నికల్లో వైయస్సార్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే సీపీఐ ప్రజాజాతా బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశమని, ఈ బస్సు జాతాను విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈ బస్సు యాత్ర ఈనెల 29వ తేదీ నెల్లూరు నగరంలోకి ప్రవేశిస్తుందని ఆ సందర్భంగా జరిగే బహిరంగ సభలో విరివిగా ప్రజలు పాల్గొని బహిరంగసభ జయప్రదం చేయాలని సీపీఐ నెల్లూరు నగర నాయకులు నెల్లూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ ముక్తియర్, నాయకత్వంలో వెంకటేశ్వర పురం తదితర ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేశారు.

నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని కళవల్ల గ్రామంలో వీరెల్ల శ్రీను కుమారుడు వీరెల్ల వీర బాబు వివాహం ఆదివారం జరిగింది. కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి వీరెల్ల శ్రీను నివాసం లో జరిగిన వివాహానికి హాజరై నూతన దంపతులు వీరెల్ల వీరబాబు సంజనను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పం చ్ దుగ్గిరాల రాఘవులు, గ్రామ పెద్దలు దామా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ దోమల నియంత్రణ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంషుద్దీన్ ఆరోగ్య కేంద్రం సిబ్బందికి రోగులకు దోమల వల్ల వచ్చే వ్యాధులు గురించి వివరించి వాటిని నివారించడంపై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 20న దోమల నివారణ దినోత్సవం జరుపుకుంటారన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ అంజమ్మ, రమాదేవి, శానిటైజర్ సూపరువైజర్ ఎస్కే సికిందర్ ల్యాబ్ టెక్నీషియన్ రవిష్ టెకజి ఏ సుధీర్, సెక్యూరిటీ అశోక్, అటెండర్ హాజరహంతుల్లా సిబ్బంది పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి మంచాలు, ఫ్యాన్‌లు వితరణ

విశాలాంధ్ర- బిట్రగుంట: గుంటూరు కు చెందిన ఆల్బినా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆదివారం బోగోలు మండలం ముంగమూరు క్రాస్ రోడ్డువద్ద గల ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి 3మంచాలు, 3 ఫ్యాన్‌లు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆల్బిన్ చారిటబుల్ సంస్థ ప్రతినిధి సెల్వరాజ్ మాట్లాడుతూ ఎటువంటి ప్రభుత్వ నిధులు లేకుండా ఆదరణ కేంద్రం నిర్వహిస్తున్న సింహాద్రి, భవానిలను అభినందిస్తున్నానని ఎంతో మంది అనాథలకు అందిస్తున్న సేవలను గుర్తించి గుంటూరు నుండి వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉద్యోగి మురళి, కావలి పోస్టల్ ఉద్యోగి దేవదాసు విద్యాశాఖకు చెందిన అనిత పాల్గొన్నారు.

పేదలకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - కావలి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భం గా ఆదివారం కావలి పట్టణ పూల సెంటర్లో పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా కావలి నుంచి కాశ్మీర్ వరకు సైకిల్ యాత్ర చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన కావలి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుంతురు శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార రాజీవ్ గాంధీ అని, భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నేడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి అభిమానుల మధ్య రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, పేదలకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లవర్ స్టాల్ వర్కర్స్ చానా, గౌస్ బాషా, మున్నా, రఫీ, ఖాదర్, ఫ్లవర్ స్టాల్ వర్కర్స్ పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

విశాలాంధ్ర - కావలి : బీసీ బాలికల వసతి గృహం సంక్షేమా ధికారి నాగేశ్వరి, బీసీ కళాశాల బాలికల వసతి గృహం సంక్షేమాధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక వసతి గృహ సముదాయంలో ఆదివారం వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి సహాయ బీసీ సంక్షేమాధికారి కే.సుధాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెలవు దినం రోజులలో మీస్వగ్రామానికి రప్పించుకొనే పద్ధతి పూర్తిగా మానుకోవాలని, వసతి గృహంలోనే ఉండి, చదువులో శ్రద్ధ తీసుకొనే విధంగా జాగ్రత్త వహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వసతి గృహాలలో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత స్థితిలో ఉన్నారని, హాస్టల్ విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అదేవిధంగా వసతి గృహ సంక్షేమాధికారులు విద్యార్థినులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూను తప్పకుండా పాటించాలని, వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్ బాష, విశ్వోదయ బాలికొన్నతపాఠశాల ప్రధానోపాధ్యా యులు లక్ష్మి మాధవి మాట్లాడుతూ ఎక్కడ విద్య విరాజిల్లు తుందో అక్కడ అభివృద్ధి తాండ విస్తుందని, విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి బాగా చదువుకొని, మీ తల్లిదండ్రులకు, మీ సంక్షేమాధికారులకు మంచి పేరు తీసుకురావాలని, మంచి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. విద్యతో వివేకం వస్తుందని, వివేకం సౌభాగ్యం తెస్తుందని, క్రమశిక్షణ, అంకిత భావం, ఆయుధంగా చేసుకొని చదువులో రాణించాలని వారు కోరారు. వసతి గృహ సంక్షేమాధికారులు విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని వసతుల పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఫాస్ట్ ట్రాక్ కేసులపై ఐజీ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఫాస్ట్ ట్రాక్ కేసులపై గుంటూరు రేంజ్ ఐజి జి.పాలరాజు సమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికా రులతో గుంటూరు రేంజ్ జిల్లా ఎస్పీతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ డాక్టరు కె. తిరుమలేశ్వర రెడ్డి పాల్గొన్నారు. డిజిపి అదేశా ల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్' లో భాగంగా ప్రయారిటీ కేసులను(ఫాస్ట్ ట్రాక్ కేసులు) కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ప్రాధాన్యతతో మోనిటరింగ్ చేయాలని ఆదేశా లి చ్చారు. జిల్లాలోని ప్రతి ఎస్‌హెచ్‌వో, సీఐ, డీఎస్పీలకు కేసు ల ప్రాధాన్యతను బట్టి ప్రతి ఒక్కరూ కొన్ని కేసులను స్వీకరించి వాటి ట్రైల్‌లను స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశాలి చ్చారు. విచారణ అధికారులు తీసుకున్న ఫాస్ట్ ట్రాక్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, దర్యాప్తు, ట్రయల్ సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను దర్యాప్తు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేరస్థులకు శిక్ష పడటం వలన బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని, నేరం చేయాలంటే ప్రజలలో భయం కలుగుతుందని, నేరాలు పునరావృతం కాకుండా అదుపులో ఉంటాయి.పట్టణ, గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్ట వచ్చన్నారు. తద్వారా ప్రజలకు పోలీసులపై నమ్మకం కలుగుతుందన్నారు. మహిళా సంబంధిత తీవ్ర నేరాలైన ఫోక్సో, రేప్, మహిళల హత్య, ఆస్థి కేసులలోని నిందితులకు కోర్టులో శిక్ష పడేవిధంగా చర్యలుతీసు కోవాలన్నారు. హత్య, గంజాయి, రేప్ కేసులో, పోక్సో నేరాలలోని నిందితులపై రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్స్ తప్పక ఓపెన్ చేయాలన్నారు.ప్రాధాన్యత కలిగిన కేసుల లో సంబంధిత అధికారులు స్వయం గా కోర్టుకు హాజరై సాక్షులకు కేసు వివరాలను తెలపాలన్నారు. కోర్టు కానిస్టేబుల్, కోర్ట్ మానిట రింగ్ సిబ్బందితో ప్రతిరోజు కేసులలో పురోగతిని తెలుసు కోవాలన్నారు. కోర్టు వాయిదాలకు నిందితులు, సాక్షులు సక్రమంగా హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైల్ సమయంలో సాక్షుల వైపు నిలబడి, ధైర్యం చెప్పి సరైన పద్ధతిలో జరిగిన నేరాన్ని గురించి కోర్టులో భయం లేకుండా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడంతో త్వరగా ట్రయిల్ ముగియ డంతో పాటు నిందితుడికి త్వరగా శిక్ష పడుతుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేరాల అదుపు చేయుటకు చట్టాలపై అవగాహనతో పాటు బేసిక్ పోలీసింగ్ అమలు చేయాలి.అనంతరం జిల్లా యస్పిమాట్లాడుతూ కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ ద్వారా కన్విక్షన్ శాతం పెంచుతామని, అమూల్యమైన సలహాలు, సూచనలు అందించిన ఐజీ కి ధన్యవాదాలు తెలిపారు.

అమ్మవారి బంగారుయంత్రం కోసం విరాళం అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంకమ్మ దేవస్థానం పునర్నిర్మాణం కోసం భక్తులు , శాసనసభ సభ్యులు నిరం తర పర్యవేక్షణలో సెప్టెంబర్ 7వ తేదీ అమ్మవారి పున ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నారు. అమ్మవారి బంగారు యంత్రం కోసం దాతలు ద్రోణాదుల అజయ్ కుమార్ సతీమని శ్రీదేవి కుమారుడు తరుణ్ సాయి1 గ్రాము బంగారం విలువ చేసే నగదు 6,250 రూపాయలు కొచ్చర్ల శ్రీహరి ధర్మపత్ని అనురాధ, కుమార్తె శ్రీదివ్య 1 గ్రాము బంగారం విలువచేసే నగదు 6,250 రూపాయలు ద్రోణాదుల అశోక్ బాబు సతీమణి శారద కుమారుడు హర్షవర్ధన్ కుమార్తె లక్ష్మీ పూజిత 1 గ్రాము బంగారం విలువ చేసే నగదు 6,250 రూపాయలు ద్రోణాదుల మాలకొండయ్య జ్ఞాపకార్థం కుమార్తె ఉమామహేశ్వరి, అల్లుడు రవి బాబు కలసి 1 గ్రాము బంగారం విలువచేసే నగదు 6,250 రూపాయలు యెనిమిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో అందించారు. ముందు దాతలకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గాంధ్ల శీను, కొడాలి కోటేశ్వరరావు, ఆవుల మాధవరావు, మంచిరాజు మురళీమోహన్, మాదాల మాల్యాద్రి పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఢిల్లీలోని సిపిఎం కార్యాలయంలో జి -20 సమావేశాలను పురస్కరించుకొని ఉయ్ ఆధ్వర్యంలో 70 కి పైగా వివిధ ప్రజా,కార్మిక, పౌర సంఘాలు మేధావులు పాల్గొని హరికిషన్ సూర్జిత్ సింగ్ భవనములో జరుగుతున్న సెమినార్ ను శనివారం ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆఫీస్ గేట్లకు తాళాలు వేసి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఆదివారం కందు కూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల ఇన్చార్జి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్.ఎ.గౌస్, సిపిఎం కందుకూరు పట్టణ నాయకులు ఎస్.కె. ముస్వర్ సుల్తానా, ఎం. పద్మ , దాసరి రామమూర్తి, టి .వెంకట్రావు మెడబలిమి. ప్రసాద్,డి. యం. రాయుడు, పి.వి రామారావు, జి. శ్రీనివాసులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తమిళనాడు సీఎంతో వాకింగ్ చేసిన ఎంపీ బీద

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: చెన్నై బీచ్‌లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు ఆదివా రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ది హిందూ గ్రూప్ పబ్లిషింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్.రామ్ ను కూడా బీద మస్తాన్ రావు కలిశారు. ముగ్గురు కలిసి సాగరతీరంలో సరదాగా వాకింగ్ చేశారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు లోని సివికే గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోని ఉన్నత పాఠశాలలో 1991- 1992 లో ఎస్ఎస్ సి చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం రాపూరు లోని కళాశాలలో అప్యాయంగా పలకరించుకోని అనందోత్సాహాల మధ్య ఘత స్మృతులను, అప్పటి విషయాలను తల్చుకుంటూ సంతోషంగా కుశల ప్రశ్నలతో కుటుంబ విషయాలు, ఉద్యోగ, వ్యాపారాలు ఒకరి వివరాలు ఒకరు తెలుసుకున్నారు. ఇకపై మిత్రుల ఇంట్లో ప్రతి కార్యానికి హాజరవుతామని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా ఆదుకోవాలని తీర్మానించుకున్నామని, ఆత్మీయ కలయిక ఆనందోత్సాహాల మధ్య జరిగిందని తెలిపారు.

జనసేనలో వైసీపీ కలిగిరి టౌన్ అధ్యక్షుడు చేరిక

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలోని ఆర్అండ్‌వి ఆఫీస్ వద్ద జనసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందు కలిగిరిమ్మ సెంటర్ నుండి ప్రాథమిక ప్రజా వైద్య శాల వరకు జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, బందారు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలిగిరి టౌన్ వైసీపీ అధ్యక్షుడుగా ఉన్న లక్ష్మీనారాయణ ను మనుక్రాంత్ రెడ్డి జనసేన కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. నారాయణ అనుచరులు 100 మంది పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ లక్ష్మి నారాయణ జనసేన లో చేరడం నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తోంది అన్నారు. 2024 ఎన్నికల్లో ఉదయగిరిలో జనసేన గెలవడం ఖాయం అని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం సిద్ధాంతంతో నడుస్తుందని రానున్న ఎన్నికల్లో ఈ రాక్ష స ప్రభుత్వాన్ని ఇంటికి పం పడం ఖాయమన్నారు. పవ న్ కళ్యాణ్ సీఎంగా చూడ డమే ధ్యేయంగా నాయకులు కార్యకర్తలు పని చే యాలన్నారు. జనసేన అధికారంలోకి వచ్చిన త ర్వాత 90 శాతం ఆదా యాన్ని రైతులకు ఖర్చు చేస్తామన్నారు. కలిగిరి గడ్డ జనసేన అడ్డా అంటూ నినాదాలు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుణదల కిషోర్ స్పందిస్తూ జనసేన పార్టీలో చేరిన తర్వాత అన్నదమ్ముల వలె అందరూ కలిసిమెలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు సుధీర్, గద్దం సందీప్, కృష్ణ సాయిదిలీప్, నాగేశ్వరరావు, సిద్ధూ, రసూల్ జనసేన వీర మహిళలు కార్యకర్తలు 8 మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అనుకూలం: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అనుకూలమైందని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 18వ డివిజన్ లోని నాగ సాయి మందిరం సమీపంలో ఆదివారం రోడ్లు డ్రైన్లకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేటర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 60 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయ కత్వంలో డివిజన్లో ఇప్పటి దాకా 4.46 కోట్ల రూపాయలతో పను లు జరిగాయని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన 60 లక్షల రూపాయలతో కలుపుకుంటే ఐదుకోట్ల రూపాయలను దాటు తాయని చెప్పారు. ఒక పక్క సంక్షేమం చేస్తూనే మరోపక్క అభివృద్ధి ని కూడా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏమైనా పనులు మిగిలి ఉంటే 30 నుంచి 40 లక్షల రూపాయల దాకా అభివృద్ధి పనులకు కేటా యిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమాన్ని మాత్రమే చేస్తుందని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, అది సరికాదన్నారు.. కార్పొరేటర్ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్, మోబినా, మూలె విజయ భాస్కర్ రెడ్డి, వైసిపి నేతలు స్వర్ణ వెంకయ్య, వంశీ, మేఘునాథసింగ్, హరిబాబు యాదవ్, ఏసునాయుడు, సునీల్ రెడ్డి, నరసింహారావు, పరమేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, పాశం శ్రీనివాసు లు, విజయ్ రెడ్డి, సురేష్ రెడ్డి, తలారి విటల్, రాజేష్, వల్లభ నేని రమణమ్మ పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ లో బ్లడ్ సెంటర్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంద్ర, రబ్బానిల ఆధ్వర్యంలో కారంపూడి క్రిష్ణ రెడ్డి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఏటూరిరవి కుమార్ రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ముందస్తు జన్మ దిన వేడుకలుఘనంగానిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు 150 యూనిట్స్ రక్తాన్ని బ్లడ్ లో రక్త దానం చేశారు. అనంతరం బ్లడ్ సెంటర్ కన్వీనర్ సి.హెచ్. అజయ్ బాబు రెడ్ క్రాస్ మెడికల్ షాప్ కన్వీనర్ యు. మురళి క్రిష్ణ రక్త దాన నిర్వాహకులైన ఇంద్ర, రబ్బాని, లను సన్మానించడం జరిగింది. అనంతరం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కన్వీనర్ అజయ్ బాబు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నందు ఏ సమయం లో నైనా రక్తం అవసరమైనప్పుడు చిరంజీవి యువత నిర్వాహకులు ముందుకు వచ్చి రక్త దానం చేయడం, ప్రాణాపాయ స్థితిలో వున్న వారిని వారూ ఆడుకోవడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఏ. సాయిరాం, యం.మధుసూదన్ రావు, బ్లడ్ సెంటర్ సిబ్బంది కృష్ణ వేణి, ఝాన్సి హరి కుమార్ రెడ్డి, మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆగిన ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలం లోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో ఇంటింటా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ నిలిచి పోయింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ గత నెల 21వ తేదీ నుంచి ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించాలని స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ గ్రామంలో స్థానిక వీఆర్వో మనోహర్‌కు బిఎల్‌వోగా బాధ్యతలు ఇవ్వడంతో మొదట్లో ఓటరు వెరిఫికేషన్ డోర్ టు డోర్ నిర్వహించారు. అనంతరం ఆయన బదిలీ పై వెళ్లిపోవడంతో ప్రస్తుతం స్థానిక సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌ను పత్రి వీర నారాయణను బిఎల్‌వో గా నియమిం చారు. అయితే ఈ సందర్భంగా బిఎల్ఓ వీరనారాయణను వివరణ కోరగా సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వహిస్తు న్నానని అంతే కాకుండా అదనంగా డిజిటల్ అసిస్టెం ట్ బాధ్య తలు కూడా తానే నిర్వహిస్తున్నానని అందువలన మరొక అదనపు బాధ్యతలు పూర్తి స్థాయిలో నిర్వహించలేక పోతున్నానని ఈ విషయం మండల తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ దృష్టికి తీసుకొని వెళ్లానని బిఎల్ఓ బాధ్యతలు మరొకరికి కేటాయించాలని తెలిపానని అన్నారు. అయితే నాకు ఈ బాధ్యతలు గత నాలుగు రోజుల క్రితమే ఇచ్చారని ఇంటింట ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ ఈనెల 21వ తేదీ లోపు పూర్తి చేయాన్నారు. బాధ్యతలు తీసుకున్న ప్పటికీ కేవలం నాలుగు శాతం ఇంటింటా ఓటరు వెరిఫికేషన్ జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింట ఓటరు వెరిఫికేషన్ కార్యక్ర మం ఏర్పాటు చేస్తే క్షేత్రస్థాయిలో బిఎల్ఓలు ఇంటింటా ఓటర్ వెరిఫికేషన్ పై శ్రద్ధ చూపించక పోవడంతో గ్రామంలోని ఓటర్లలో క్షేత్రస్థాయి పరిశీలనకు రాకుండా ఓటర్ జాబితా తయారు చేస్తున్నారే మోనని పలువురు గ్రామంలోని ఓటర్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన -57 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సేవా భారతీయ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభి స్తుంది. స్థానిక కోట మిట్ట లోని జై భజరంగ్ వ్యాయామశాలలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 57 మంది రోగులకు, జయ భారత్ హాస్పిటల్ వైద్యులు చైతన్య ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి దాతలుగా వెంకయ్య, అంజమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొండపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఈ వ్యాయామశాలలో ఉచితంగా వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 47, 48 డివిజన్ల ప్రజలే కాక, ఇతర ప్రాంతాల నుంచి కూడా రోగులు ఎక్కడకు వచ్చి వైద్య సేవలను పొందుతున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. సమా జంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో జీవించాలని కోరారు. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సేవా భారతి సమన్వయకర్త కనగలూరు స్వామి, తిరువత్తూరు శివ శంకర్, మధు పాల్గొన్నారు.

వైసీపీలో ముస్లిం యువత చేరిక

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వైసీపీలో చేరిన నెల్లూరు రూరల్ ముస్లిం యువత ను కండువా కప్పి పార్టీలోకి ఎంపీ ఆదాల ఆహ్వానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టీడీపీని వీడి పలువురు అధికార వైసీపీలో ఆదివారం ముస్లిం యువత చేరారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలన్న సంకల్పంతో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై 31 వ డివిజన్ టైలర్స్ కాలనీ చెందిన ముస్లిం యువత సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ ఖాదర్ మస్తాన్ ఆధర్యంలో అధికారికంగా నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీని వీడి వైసీపీలో సయ్యద్ ఫరీద్, జిలాని, బాబాసాహెబ్, సీతారామయ్య, మస్తాన్ సాహెబ్, రబ్బానీ, అఫ్రోజ్, మధు, సామీ, రాజు, రత్నరెడ్డి, రావణయ్య, నాగేశ్వరావు తదితరులు వైసీపీలో చేరారు వైసీపీలో చేరిన 31వ డివిజన్లోని టైలర్స్ కాలనీ చెందిన ముస్లిం యువతకు వైఎస్ఆర్సిపి జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ రూరల్ నాయకత్వంలో పనిచేసేందుకు స్వచ్ఛందంగా టీడీపీని వీడి వైసీపీలో చేరిన ముస్లిం యువత కు అన్ని విధాలా అండగా ఉంటానని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి సియం వైయస్ జగన్ చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నారని ఎంపి ఆదాల తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానన్ని ఎంపి ఆదాల హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. నేడు వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణ వెంకయ్య, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , టీవీఎస్ కమల్, రామయ్య, సతీష్, గౌస్, చంద్రారెడ్డి, షేక్ రియాజ్, కార్పొరేటర్ షేక్ సత్తార్, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, షేక్ ఖలీల్, కంతర్ ఆలీ తదితరులతో పాటు వైసీపీ నాయకులు, పలువురు కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నారాయణకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగరం 49వ డివిజన్‌లో డోర్ టూ డోర్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ క్షేత్ర స్థాయి లో జరుగుతోంది. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొ న్నారు. నారాయణకి స్థానిక మహిళలు, టీడీపీ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. నారాయణే స్వయంగా ఇంటింటికెళ్లి 'మీ ఇంట్లో ఓటర్లు ఎంత మంది ఉన్నారు? ఎవరినైనా కొత్తగా చేర్పించాలా? అని అడిగి తెలు సుకుంటున్నారు. ఏ ఇంటికెళ్లినా, తాను మంత్రిగా ఉన్న సమ యంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ఈ సారి ఖచ్చితంగా మీకే ఓట్లు వేసి మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించు కుంటా మని ప్రజలు చెబుతుంటే చాలా సంతోషంగా ఉందని నారాయణ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లా డారు. మీ ఆశీస్సులు, సహకారం ఉంటే నెల్లూరుని మోడల్ నియోజకవర్గంగా డెవలప్ చేసి చూపుతానని హామీ ఇచ్చారు. 49వ డివిజన్‌లో వాటర్ సమస్య ఉందని తన దృష్టి కి వచ్చిందని త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. 246 బూత్‌లో 750 మంది ఓటర్లను పలకరించానని, వారందరూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుటుండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఏసీసుబ్బారెడ్డి స్టేడియం వద్ద రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని త్రివర్ణంలో తయారు చేసిన భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీచేసి పార్టీ శ్రేణుల్లో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను రాజకీయాల్లో ప్రోత్సహించేందుకు 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించిన మహనీయులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పంచాయతీ రాజ్ చట్టం అమలు చేసి ఢిల్లీ నుంచి గ్రామాలకు చేరాల్సిన పంచాయతీ నిధులను దారి మళ్లించి దుర్వినియోగం కాకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిన రైతు పక్షపాతి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. పోలియో మహమ్మారికి పూర్తి స్థాయిలో నియంత్రణ చేపట్టింది కూడా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలోనే అన్నారు. యువత ఆధ్వర్యంలో నేడు ఐటిరంగం అభివృద్ధి పథంలో ఉరకలు వేయడానికి రాజీవ్ గాంధీ దూర దృష్టే కారణం అన్నారు. అనంతరం విద్యార్థులకు నో టు పుస్తకాలు పె న్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సివి.శేషారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, నగర ఇన్‌చార్జి షేక్ ఫయాజ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా అనిల్ కుమార్, 4 పిసిసి కార్యదర్శి నట్రంబాక మోహన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పప్పర్తి గణేష్ బాబు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రాజా, ఐఎన్‌టీయుసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ అల్లావుద్దీన్, మహిళా నగర అధ్యక్షురాలు మంజుల, చేను సుజాత, మండలాధ్యక్షుడు బిట్టా కిషోర్ బాబు, నాగిరెడ్డి రాజేష్ రెడ్డి, మున్నా, మహేష్, రెహమాన్, ఫజులుద్దీన్, అరవ దాస, మోహన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

గెలాక్సీ ఫ్లిప్ ఫోన్ లకు విశేష ఆదరణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నూతన ఉత్పాదనలైన గెలాక్సీ ట్రిప్ 5, ఫోల్డ్ 5 ఫోన్లకు మంచి ఆదరణ లభిస్తుందని, శ్యాంసంగ్ సీఈవో బేబీసన్ ప్రకటనలో తెలిపారు. కేవలం 24 గంటల వ్యవధిలో తమ ఫోన్లు లక్ష పైగా బుకింగ్స్ అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. నాలుగవ తరం పోర్టబుల్ గెలాక్సీ జెడ్ ఫ్లెస్ ఫోర్, జెడ్ ఫోర్డ్ 4 తో పోలిస్తే, ఐదవ తరం ఫోన్లు అత్యధికంగా బుకింగ్స్ వచ్చాయని తెలిపారు. గతంతో పోల్చుకుంటే 1.7 రెట్లు అధికంగా తమ కంపెనీ ఫోన్స్ బుకింగ్ జరిగాయని తెలిపారు. ప్రీ బుకింగ్స్ జులై 27వ తేదీ నుంచి ప్రారంభించామని తెలిపారు. వినూత్న సాంకేతికతకు అనుగుణంగా, వినియోగదారుల ఆలోచనలకు తగ్గట్టుగా నూతన అంగులతో ఫోన్లను తమ సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ రెండు ఫోన్ల ఉత్పాదనలు ఐటీ ఎక్స్ 8 సపోర్ట్, ఎయిర్ క్రాఫ్ట్ గ్రేడ్ అల్యూమినియం ఫ్రేమ్, ఫ్లెక్స్ విండో, బ్లాక్ కవర్ రెండింటికి వచ్చేలా కార్లింగ్ గొరిల్లా గ్లాస్ విక్టర్ తయారు చేయడం జరిగింది అని తెలిపారు. వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తమ సంస్థ ఫోన్లో ఉత్పత్తులకు ప్రజల ఆదరణ మరింతగా లభించాలని కోరారు.

కాకర్ల ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఉదయగిరి: కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని వింజమూ రు మండలం లెక్కల వారి పాలెం లోని హజరత్ స్వామి చెట్టు సమీపంలో పేద ప్రజల కోసం మెగా వైద్య శిబిరం లో అనుభజ్ఞులైన వైద్య నిపుణులు డాక్టర్ సందని, డాక్టర్ జె సంధ్య, డాక్టర్ కే మనోజ్ కుమార్, డాక్టర్ టీ లాస్య , డాక్టర్ కే సంతోషి, డాక్టర్ కె గిరీష్ కుమార్, డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వందలాది మంది ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. వైద్యనిపుణులు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యులు సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇంత మంది వైద్యులు ఒకేసారి తమ గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న ఏకైక నాయకుడు కాకుల సురేష్ అని మహిళలు ప్రత్యేకంగా ఆయన సేవలను కొని యాడారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేస్తున్న కృషి నియోజక వర్గంలోని ప్రజలు మరిచిపోలేరని పలు వురు సురేష్ కు అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎవరికి కష్టం వచ్చినా తనకు తన కష్టంగా భావించి ఆర్థిక సాయం అందించడంతో పాటు సేవా కార్యక్రమాలతో యువతను మహిళలకు ఉపాధి కల్పిస్తున్న కాకర్ల సురేష్ అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గద్దె జయంత్ చంద్రశేఖర్ (ఎన్ఆర్ఐ) కోనేటి మార్కండే యులు, రాము, కముద్ర శ్రీనివాసులు, బందారం సత్యనారా య ణ, భువనేశ్వరం, విజయ్, మాల్యాద్రి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.